# నయా పెంబి జీపీ భవనం

మండలకేంద్రంలోని పంచాయతీ భవనం సకల హంగులతో ఆకట్టుకుంటున్నది. తెలంగాణ ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసింది. దీంతో సకల హంగులతో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారు. ప్రహరీలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. అలాగే భవనం చుట్టూ వివిధ రకాల పూలు, అలంకరణ మొక్కలు నాటడంతో ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తున్నది. నూతన భవనంలో పాలనా వ్యవహారాలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఉండడంతో గ్రామస్తులు, పాలక వర్గ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

-పెంబి, అక్టోబర్ 19




పెంబిలోని పాత గ్రామ పంచాయతీ భవనం




పెంబిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం



## పాత భవనంలో వసతులు ఉండేవి కావు..

పాత గ్రామ పంచాయతీ భవనంలో కనీస వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. గ్రామ సభ నిర్వహించేందుకు కూడా అనుకూలంగా స్థలం ఉండేది కాదు. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసింది. ఇప్పుడు సకల సౌకర్యాలతో నిర్మించిన భవనంలో పాలనా వ్యవహారాలు సక్రమంగా జరుగుతున్నాయి.

-అర్గుల పూర్ణచందర్ గౌడ్, సర్పంచ్, పెంబి

నాడు.. నేడు Naadu-Nedu

## రేషన్ బియ్యం పట్టివేత

దిలావర్‌పూర్, అక్టోబర్ 19 : నిర్మల్ భైంసా 61వ జాతీయ రహదారిపై గురువారం పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు నిర్మల్ గ్రామీణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలానికి చెందిన ఒకరు ఆటోలో ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిర్మల్ నుంచి భైంసా వైపునకు తరలిస్తుండగా ప ట్టుకున్నారు. వాటి విలువ దాదాపుగా రూ. 10 వేల వరకు ఉంటుందని తెలిపారు. తనిఖీల్లో దిలావర్‌పూర్ ఎస్ఐ ఎండీ యాసిర్ హరాఫత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నాటుసారా కేంద్రాలపై దాడులు

పెంబి, అక్టోబర్ 19: నాటుసారా తయారీ కేం ద్రా లపై దాడులు చేస్తున్నామని ఎక్సైజ్ ఎస్ఐ రాయ బారపు రవికుమార్, పెంబి ఎస్ఐ రజినీకాంత్ అన్నారు. మండలంలోని పెంబి తండా, ఇటిక్యాల తండా గ్రామాల్లోని స్థావరాలపై గురువారం సం యుక్తంగా దాడులు నిర్వహించా రు. 30 లీటర్ల నాటు సారా, తయారీకి నిల్వ ఉంచి న 1800 లీట ర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసు కొని ముగ్గురిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అ బ్కారీ శాఖ నిఘా విభాగం సీఐ గంగారెడ్డి, అబ్కారీ శాఖ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను అంటే ఉపేక్షించం



హమాలీపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇస్తున్న పలువురు

భైంసా, అక్టోబర్ 19 : రైతులను ఏమైనా అంటే ఉపేక్షించేది లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబు అన్నారు. పట్టణంలోని మార్కెట్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోయా విక్రయించేందుకు వచ్చిన రైతులపై హమాలీ చేయి చేసుకోవడంతో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశించామన్నారు. మూడు రోజుల్లోగా సమాధానం చెప్పాలని, లేకుంటే హమాలీ లైసెన్స్‌ను రద్దు చేయాలని సైతం అధికారులకు సూచించినట్లు తెలిపారు. అనంతరం కురుమ సంఘం వారు దాడికి పాల్పడిన హమాలీపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. అంతకుముందు కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన పలువురు పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని మార్కెట్ చైర్మన్ రాజేశ్‌బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జేకే పటేల్, కార్యదర్శి అడెల్లు తదితరులు ఉన్నారు.

### సోయా ఆగయా..



సోయాను కొనుగోలుకు తీసుకువచ్చిన రైతులు

భైంసా, అక్టోబర్ 19 : పట్టణంలోని గాంధీగంజ్‌లో మార్కెట్ ఆధ్వర్యంలో ఈ- నామ్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు చేపట్టారు. దీంతో గురువారం రైతులు పెద్ద ఎత్తున సోయా పంటను తీసుకురాగా ఎటుచూసినా ధాన్యాపు రాసులే కనిపించాయి.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు

సొనాల, అక్టోబర్ 19: మండలంలోని ఘన్‌పూర్ సమీపంలో గల అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రవి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్యం, నగదు, మత్తు పదార్థాల వంటివి అక్రమ రవాణ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తనిఖీల్లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మోహన్, రామమూర్తి, పీఆర్ అధికారి రఘువీర్‌రెడ్డి ఉన్నారు.

### కరంజ(టీ) అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ..

భీంపూర్, అక్టోబర్19 : మండలంలోని సరిహద్దు గ్రామం కరంజి(టీ) అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు , సర్వైలెన్స్ సిబ్బంది గురువారం తనిఖీలు చేపట్టారు. సమీప మహారాష్ట్ర చిట్టిల నాగాపురం నుంచి కరంజి (టీ) మీదుగా తెలంగాణలోకి వచ్చిపోయే వాహనాలు , పాదాచారులను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అలాగే అటు పెన్‌గంగ పరీవాహక గుబిడీ , అంతర్గాం, వడూర్, గొల్లగఢ్, తాంసి(కే) శివార్లపై కూడా నిఘా పెట్టారు. మహారాష్ట్ర దేశీదారు , గంజాయి , డబ్బు లాంటివి అక్రమ రవాణ కాకుండా చూస్తున్నారు. బెల్టుషాపులపై ఎక్సైజ్, మండల పోలీసులు దృష్టిపెట్టారు. సీఐ నరేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ లాల్‌సింగ్ నాయక్ సిబ్బందితో 24 గంటల పాటు తనిఖీలు చేపడుతున్నారు.

### రూ.90 వేలు స్వాధీనం

తలమడుగు, అక్టోబర్ 19 : మండలంలోని లక్ష్మీపూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్‌వో ఆఫీస్ స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీం అధికారి ఆడె మధుసూదన్, ఏఎస్ఐ బీ సురేందర్, వీడియోగ్రాఫర్, ఎక్సైజ్ సిబ్బంది పోచ్చన ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. నాందేడ్ జిల్లా కిన్వాట్ తాలూకా కోఠ్రకు చెందిన ముస్కాన్ పటాన్ ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.90 వేలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ధనశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.



సొనాల : కారును తనిఖీచేస్తున్న పోలీసులు, ఎక్సైజ్ అధికారులు

### కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద..

ఉట్నూర్, అక్టోబర్ 19 : మండలంలోని కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అటుగా వచ్చిన ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఈవీఎంల నిర్వహణపై శిక్షణ

బోథ్, అక్టోబర్ 19: బోథ్ నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, సెక్టోరల్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై గురువారం శిక్షణ ఇచ్చారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు కేటాయించిన ఈవీఎంలలో ఏవైనా సాంకేతిక సమస్యలు రాకుండా సరి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బోథ్ తహసీల్దార్ సుభాష్‌చందర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్వో చాహత్ బాజ్‌పాయ్

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



దస్తురాబాద్,అక్టోబర్ 19 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు వ్యాధుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మెడికల్ క్యాంపులను నిర్వహించి వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్, హెచ్‌ఈవో వేణు గోపాల్, హెచ్‌వీ లలిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో ధన్‌రాజ్